విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, ఫిబ్రవరి 2023

లబ్దిదారులకు అప్పగించడంలో విఫలం

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : జగనన్న ఇళ్ళకు పట్టణాల్లో 2, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల స్థలాన్ని కేటాయించాలని ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని, టిడ్కో గృహాలు త్వరిత గతిన పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో జగనన్న ఇళ్ళు, టిడ్కో గృహాల లబ్దిదారుల తో సీపీఐ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో 80 శాతం పూర్తి అయిన టిడ్కో గృహాలను లబ్దిదారులకు అప్పగించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాల సముదాయం వద్ద రోడ్లు, మురుగు కాల్వలు, త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ అధికారంలోకి రాగానే ఆర్భాటంగా రాష్ట్రంలో 32లక్షల మందికి జగనన్న ఇళ్ళ పేరుతో పట్టాలిచ్చారే గాని ఇల్లు నిర్మించిన పాపాన పోలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. 2019 నుండి 2021నాటికి 15లక్షల జగనన్న ఇళ్ళు నిర్మిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోయారని తూర్పార బట్టారు. జగనన్న ఇళ్ళకు లక్షా ఎనభై వేలు మాత్రమే కేటాయిస్తున్నారని ఆ సొమ్ము ఏమాత్రం చాలదని స్పష్టం చేశారు. అంతేకాకుండా కేంద్రం లక్షా యాభై వేల రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం 30 వేలు కలిపి లక్షా ఎనభై వేలు ఇస్తోందని ఆ సొమ్ము సైతం డ్వాక్రా మహిళలతో వసూలు చేయడం దారుణమన్నారు. దీంతో వైసీపీ ప్రభుత్వం జగనన్న ఇళ్ళకు ఒక్కరూపాయి కూడా ఇవ్వనట్లేనని ప్రజలందరూ యోచించాలన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక కంకర సిమెంటు ఇనుము ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో జగనన్న ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తూ ముందాస్తుగా రోడ్లు, మురుగు కాల్వలు, త్రాగునీటి వసతి విద్యుత్ సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు కేరళ రాష్ట్రంలో 4లక్షల 80వేలు, తెలంగాణలో 4 లక్షలు కేటాయిస్తున్నారని ఆ క్రమంలోనే జగనన్న ఇళ్ళ లబ్దిదారులకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఉద్ఘాటించారు. 5లక్షలు కేటాయించి జగనన్న ఇళు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లబ్దిదారులకు ఉపయోగపడే విధంగా జగనన్న ఇళ్ళ నిర్మాణం జరగడం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. 6న జగనన్న ఇళ్ళు, టిడ్కో గృహాల లబ్దిదారులతో జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. లబ్దిదారులందరూ ధర్నా కు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, రాజేష్‌గౌడ్, నగరసహాయ కార్యదర్శి అల్లిపీర, నాయ కులు చాంద్ బాష, బంగారు బాష,మున్నా, న్నాగప్ప,వరలక్ష్మీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నివేశ స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : సీపీఐ పోరుబాటలో భాగంగా అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మభిక్షం కాలనీలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీని శుక్రవారం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, పలువురు ఆపార్టీ నాయకులు సందర్శించారు.లబ్ధిదారులను కలసి ఇళ్ళ నిర్మాణాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ అక్కంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 350 మంది లబ్ధిదారులకు కామారుపల్లి లేఔట్ లో ఇంటిపట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇళ్ళు కట్టుకోవడానికి స్థలం అనుకూలంగా లేదని లబ్ధిదారులు వెళ్లిపోవడంతో అధికారులు లేఔట్ ను తొలగించారన్నారు. ఇప్పటివరకు లబ్ధిదారులకు మరెక్కడా ఇంటిస్థలం చూపించలేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల లబ్ధిదారులకు పాడి ఏర్పాటు చేసుకునేందుకు సరిపడా 3సెంట్ల స్థలం కేటాయించాలని ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్,ఇనుము, కంకర ఉచితంగా ఇవ్వాలని,జగనన్న కాలనీల్లో ముందస్తుగా మౌలిక వసతులను సమకూర్చాలన్నారు. ఫిబ్రవరి 6న జిల్లా కలెక్టరేట్ వద్ద జరగబోయే ధర్నా కార్యక్రమానికి లబ్ధిదారులందరూతరలిరావాలన్నారు. అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోతే ఫిబ్రవరి 22న విజయవాడలో జరగబోయే మహాధర్నా కు లబ్ధిదారులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. రాప్తాడు నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి పీట్ల రామక్రిష్ణ,సహాయ కార్యదర్శి శ్రీకాంత్,రూరల్ మండల కార్యదర్శి రమేష్, శాఖా కార్యదర్శులు వెంకటనారాయణ,అప్పిరెడ్డి,కాలనీ నాయకులు నాగప్ప, వీరాంజనేయులు,నారాయణ స్వామి, రామాంజినేయులు, అంజినప్ప,తదితరులు పాల్గొన్నారు.

విస్తృతస్థాయి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - గుంతకల్లు : రాష్ట్రంలో పేద ప్రజలకు సొంతింటి కళ నెరవేరాలంటే జగనన్న ఇంటికి ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక భీటీ పకీరప్ప ఫంక్షన్ హాల్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ఆధ్వర్యంలో సొంత ఇల్లు కోసం లబ్ధిదారుల ఘోషపై అఖిలపక్ష పార్టీల విస్తృత సాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి అధ్యక్షత వహించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ నియోజికవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్,టిడిపి నాయకులు కె.సి.హరి,వెంకట శివుడు,హిమబిందు, కాంగ్రెస్ పార్టీ దౌల్తాపురం ప్రభాకర్,బిఎస్పి పార్టీ శ్రీనివాసరాజు,జైభీమ్ పార్టీ గౌసియా,ఎం ఆర్‌పిఎస్‌వి.ఆనంద్,సంచార జాతుల రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి విసి కుల్లాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ఇంటి సమస్యలపై పరిష్కరించేందుకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 26 జిల్లాలో లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంలో 4 లక్షల 80వేలు ఆ ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇచ్చింద న్నారు.పక్కన తెలుగు రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం నాలుగు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇచ్చింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు ఇన్చార్జ్ ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఇందిరమ్మ కాలనీలో ఒకొక్క లబ్ధిదారులకు రెండు సెంట్ల వరకు స్థలం ఇవ్వడం జరిగిందని అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను లాక్కొని ఒక్క సెంటుగా కుదించి పాత లబ్ధిదారుల కు ఇవ్వకుండా అరకొరా లబ్ధిదారులకు ఒక సెంటుగా ఇచ్చేసారన్నారు. జగదీష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమ పోరాటానికి తమ వంతు కాంగ్రెస్ పార్టీ కూడా పూర్తి మద్దతు తెలుపుతుందని తెలిపారు. బిఎస్‌పి పార్టీ గుంతకల్లు ఇంచార్జ్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్ర పేద ప్రజలకు సొంతిల్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చింది. సిపిఐ జిల్లా నాయకులు అబ్దుల్ వహాబ్ ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్,సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, మహిళా సమైక్య నియోజకవర్గం కార్యదర్శి రామాంజనమ్మ, సిపిఐ నాయకులు గుత్తి మండల కార్యదర్శి రాందాసు, పామిడి మండల కార్యదర్శి రహీం, మల్లయ్య,బాబా ఫక్రుద్దీన్, ప్రసాద్ ,ఉమ్మర్ భాష, మురళీకృష్ణ,నందు, కొట్టాల సూరి,ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్ నాయక్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ పోటీల్లో విజయదుందుభి మోగించాలి

విశాలాంధ్ర-రాప్తాడు : ఒరిస్సా రాష్ట్రంలోని పూరీలో ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరగనున్న సీనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలలో పాల్గొనే ఏపీ పురుషుల, మహిళల జట్లు విజయదుందుభి మోగించాలని సాఫ్ట్ బాల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.నాగేంద్ర ఆకాంక్షించారు. అనంతపురంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో వారం రోజులపాటు జరిగిన శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి సి.నాగేంద్ర, ఆర్డీటీ గ్రాస్ రూట్ లెవెల్ కోఆర్డినేటర్ ఓబులేసు, సాఫ్ట్ బాల్ సంఘ సభ్యులు ఎన్.కేశవమూర్తి, కోచ్ బద్రీనారాయణ హాజరయ్యారు. క్రీడా కారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఒరిస్సాలోని పూరిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే జాతీయస్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఏపీకి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, అదేవిధంగా గోవాలో జరిగే జాతీయ క్రీడలలో ఎంపికయ్యి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని చేజిక్కించుకోవాలని అన్నారు. ఆర్డిటీ సంస్థ, ఆర్.డి.టి. ప్రోగ్రాం డైరెక్టర్ మాంచూ ఫెర్రర్ సహకారంతో సాఫ్ట్ బాల్ క్రీడా జాతీయస్థాయిలో అత్యున్నత స్థాయిలో నిలిచిందని క్రీడాకారులు ఉన్నతమైన విలువలతో క్రీడలతో పాటు తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర - కూడేరు: కూడేరు మండలం కడదం కుంట లో శుక్రవారం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులు, వైస్సార్సీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను ప్రజలకు మాజీ ఎమ్మెల్యే వివరించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, దేవ,నాయకులురామచంద్రారెడ్డి,వడ్డే గంగాధర, మండల ప్రజాప్రతి నిధులు, అధికారులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోనెహాళ్ గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారి గీత భార్గవి ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై విద్యార్థులతో ర్యాలీ ద్వార అవగాహన కల్పించటం జరిగింది. వ్యక్తి గత పరిశుభ్రత పాటించమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోమని, నీటి డ్రమ్ములపై మూతలు పెట్టుకోవాలని, వారంకు ఒకసారి డ్రై డే పాటించమని, రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలని, డెంగీ మలేరియా వైరల్ జ్వరాలు రాకుండ పై నియమాలు పాటించాలని ప్రజలకు తెలియ జేయటం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు హనుమంతప్ప, ఎం.ఎల్‌హెచ్‌పి గౌతమి, ఆరాగ్యకార్యకర్త వెంకటరమణ,ఆశవర్కర్లులావణ్య,సరళ పాల్గొన్నారు.

ఉరవకొండ తహసిల్దార్‌గా షాబుద్దీన్

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ తాహసిల్దార్ గా షాబుద్దీన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విడపనకల్లు తాహసిల్దార్ బ్రహ్మయ్య ఇంచార్జ్ తాహసిల్దారుగా ఇంతకు మునుపు ఇక్కడ పనిచేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాహసిల్దార్‌కు కార్యాల సిబ్బంది అభినందనలు తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికికృషి చేస్తానని తాహసిల్దార్ విలేకరులకు తెలిపారు.

పెరుగుతున్న రాజకీయ కక్షలు

- మేల్కోని పోలీస్ అధికారులు

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : రాయదుర్గం మండలం పరిధిలోని ఉన్న చదం గొల్ల దొడ్డి గ్రామంలో రోజురోజుకీ రాజకీయ దీక్షలు పెరిగి పెద్ద ఎత్తున దారి తీసే అవకాశం ఉందని గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిదర్శనంగా ఇంతకుముందు అగ్నికు ఆహుతైన ద్విచక్ర వాహనం, కన్నేపల్లి వీరన్న పల్లెపల్లి ముతప్ప వారి తోటలో గుర్తుతెలియ వ్యక్తులు గడ్డివాముకు నిప్పుందించడం జరిగిందని, అదేవిధంగా గత నెల లో బాబు రావు అనే వ్యక్తి పొలంలో కూడా 19వ తేదీ కూడా గడ్డివాదం దగ్ధం జరిగింది. వరుసగా ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయనీ పోలీసులు గాని, ప్రజాప్రతితులు గాని పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవి వర్గ కక్షాలకు దారి తీస్తాయని, ఇప్పటికైనా అధికారులు వీటిని అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ కక్షులకు దూరంగా ఉంచి గ్రామ ప్రజలను కాపాడవలసిందిగా వారు తెలిపారు. ఈ

మధ్య కాలంలో జరిగిన మెచ్చిరి గ్రామంలో వివాదం చిలికి చిలికి ఊరంతా వ్యాపించింది. దీంతో గత పది రోజుల నుంచి గ్రామాల్లో పికేటింగ్ కొనసాగుతున్నది. ఇల గ్రామాల్లో శాంతి భద్రతలు కరువయ్యాయన్నారు.

ఉపాధి హామీ కోతపై సీపీఐ నిరసన

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : ఉపాధి కూలీల వలసలు ఆపేందుకు ప్రవేశ పెట్టిన మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని బడ్జెట్ లో నిధులు కుదించడం కూలీల పొట్టలు కొట్టడమేనని సీపీఐ అనుబంధం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి విమర్శించారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని టవర్ క్లాక్ సర్కిల్ లో ఉన్న మహాత్మ గాంధి విగ్రహం వద్ద వ్యకాస నాయకులు, కూలీలతో కలసి ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ కనుసన్నల్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ విడుదల చేసిన 2023 - 2024 వార్షిక బడ్జెట్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా కోత విధించారని మండిపడ్డారు. కేవలం 60వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి కష్టించి పనిచేసే గ్రామీణ నిరుపేద కూలీలను నిలువునా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020-2021 వార్షిక బడ్జెట్లో 98వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2022- 2023 బడ్జెట్లో 25వేల కోట్లు తగ్గించి 73 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని ఆవేదన వ్యక్తంచేశారు. అయితే ఈ ఏడాది బడ్జెట్లో మరో 13 వేల కోట్ల రూపాయలు తగ్గించి 60 వేల కోట్ల రూపాయలు మాత్రమే ప్రకటించడం బాధాకరమన్నారు. 2014 లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి యేటా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చడమే ధ్యేయంగా ప్రధాని మోదీ పాలన కొనసాగిస్తున్నాడని తూర్పార బట్టారు. నిధులు కుదించడంతో చేసేందుకు పనిలేక ఉపాధి కూలీలు పట్టెడన్నం కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. ప్రతి యేటా బడ్జెట్లో కోతలు విధిస్తూ వ్యవసాయ రంగానికి అన్యాయం చేస్తున్నా రని దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి 2 లక్షల 40 వేల కోట్లు కేటాయించాలని,ఉపాధి లేని కూలీలకు సంవత్సరానికి 2 వందల పని దినాలను కల్పించి రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెరుగు సంగప్ప, బండారు శివ,శ్రీనివాసులు, నీళ్లపాల రామకృష్ణ,ఎర్రపోతన్న, వెంకట్, నారాయణ, నారప్ప,మౌలాలి,రసూల్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఉరవకొండ: జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో గత సంవత్సరం కన్నా రూ.29 వేల 400 కోట్ల రూపాయలను కోత పెట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద తాలూకా సిపిఐ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తాలూకా కార్యదర్శి జే. మల్లికార్జున మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం బడ్జెట్లో రూ. 89వేల400 కోట్లు కేటాయించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానా లపై మహాత్మ గాంధీకి వినతి పత్రాన్ని అందించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు మల్లేష్, ఉరవకొండ మండల కార్యదర్శి తలారి మల్లి కార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, విడపనకల్లు కార్యదర్శి రమేష్, రైతు సంఘం నాయకులు నాగరాజు, మహిళా సంఘం నాయకురాలు నూర్జహాన్ వన్నూరమ్మ పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు రద్దు చేస్తే పోరాటం చేస్తాం

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : 2017 సంవత్సరంలో అప్పటి మంత్రివర్యులు పరిటాల సునితమ్మ బీ. యాలేరు గ్రామానికి చెందిన దళితు లు ఇల్లు లేక అనేక ఇబ్బందుకు పడుతుంటే ఆత్మకూరు మండల రెవెన్యూశాఖ అధికారుల చేత సర్వే చేపించి ప్రభుత్వం నుంచి భూములు కొని దాదాపు 270 ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. 2019 సంవత్సరంలో వైస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గతంలో పరిటాల సునితమ్మ ఇంటి పట్టాలు పంపిణీ చేశారనే ఉలద్దేశంతో ఆత్మకూరు రెవెన్యూ అధికారుల చేత బలవంతగా ఇంటి పట్టాలు రద్దు చేయాలని రద్దు చేపించి బీ.యాలేరు గ్రామా నికి చెందిన దళితులకు తీవ్ర అన్యాయం చేయడం ద్వారా ఆత్మకూరు తహ సీల్దర్, అనంతపురం ఆర్‌డిఓ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురాం, మండల కన్వీనర్ ముట్టల శ్రీనివాసులు, జన సంగం అధ్యక్షుడు దాసగాని కుల్లాయప్ప, దళిత సైన్యం అధ్యక్షుడు ఏ.పి ముత్యాలు శ్రీనివాసులు,రామగిరి ఎస్.సిసెల్ అధ్యక్షు డు వెంకట రాముడు ఎస్.సి సెల్ జిల్లా నాయకులు సుబ్బారాయుడు,పాలచెర్లముత్యాలు,నేమిలివరంలక్ష్మీనారాయణ,పోతన్న,పెద్దన్న, టిఎన్‌టియు.సినాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

సిఎ టాపర్‌గా నలంద కాలేజీ విద్యార్థులు

విశాలాంధ్ర-అనంతపురం క్లాక్ టవర్ : నలంద సిఎ ఫౌండేషన్ లో డిసెంబర్ 2022 సంవత్సరంలో అనంతపురం జిల్లా టాపర్‌గా నలంద సిఎ ఫౌండేషన్‌లో జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో సిఎ ఫౌండేషన్ డిసెంబర్ 2022 ఫలితాలలో 400 మార్కులకు గాను బి.హేమంత్ -311 మార్కులతో డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత సాధించిన అనంతపురం జిల్లా టాపర్ గా నిలిచారు. మరియు కృష్ణ -295, అశోక్ కుమార్ రెడ్డి -288, ధీరజ్ కుమార్ -265, హర్షవర్ధన్ -257, అంబానీ మెహత -245, సయ్యద్ ఫాజల్ -233, యువరాజు -231, పార్థ సారధి -220, శశిధర్ -211 మార్కులతో సిఎ ఇంటర్ కోర్సుకు అర్హత సాధించారు. అనంతపురంలో నలంద విద్య సంస్థల సిఎ ప్రణాళిక లో భాగంగా ఇంటర్మీడియట్ విద్యతో పాటు సి ఎ ఫౌండేషన్ లో కోచింగ్ తీసుకొని పై న పేర్కొన్న విద్యార్థులు ఉత్తీర్ణతలయ్యారు. ఈ విజయం తో అనంతపురం నలంద సి ఎ అకాడమీ నుండి సిఎ ఇంటర్ కోర్సుకు అర్హత సాధించిన మొత్తం విద్యార్థుల సంఖ్య 492 అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంతటి ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులు లను వారి తల్లిదండ్రులను కాలేజీ యాజమాన్యమును ప్రత్యేకంగా రీజినల్ హెడ్ కేతినేని మాధవ రావు, ప్రిన్సిపాల్ ఖాజీబాబు కాలేజీ స్టాఫ్ అభినందనలు తెలియజేశారు.

కబ్జాలో అనంత కార్పొరేషన్ స్థలాలు

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : అనంత నగరంలోని కోట్ల రూపాయలు విలువ చేసే కార్పొరేషన్ స్థలాలు యథేచ్చగా కబ్జాకు గురౌతున్నాయని సెంట్రల్ పార్క్, శ్రీనగర్ కాలనీల్లో ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లోనే ఆక్రమణలు జరుగుతున్నాయని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో సహాయ కార్యదర్శులు రమణ,అల్లిపిరా లతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నగర నడిబొడ్డున ఉన్న 7 ఎకరాల సెంట్రల్ పార్క్ భూమిలో ఒకటిన్నర ఎకరా భూమి వైసిపి నాయకుల కబంధహస్తాల్లోకి వెళ్లిపోయిందని ఆరోపించారు. గత కొన్నేళ్లుగా సీపీఐ పోరాటంతో సంభందిత అధికారులు సర్వే చేశారేగాని ఇప్పటి వరకు ఆ సర్వే రిపోర్టును బయట పెట్టకుండా గోప్యంగా ఉంచారని గుర్తు చేశారు. ఏకంగా సెంట్రల్ పార్క్ లో 60 కోట్ల రూపాయలు విలువ చేసే భూమి వైసీపీ నాయకుల ఖాతాలోకి వెళ్ళనుందని ఏకరువు పెట్టారు. సెంట్రల్ పార్క్ కబ్జా పై సమాచార హక్కు చట్టాన్ని అనుసరించి కార్పొరేషన్ అధికారులకు దరఖాస్తు చేసినా బుట్టదాఖలు చేస్తున్నారే తప్ప అడిగిన సమాచారం ఇవ్వడం లేదని ఏకరువు పెట్టారు. ఆ క్రమంలోనే శ్రీ నివాసనగర్ లో కార్పొరేషన్ స్థలం కబ్జాకు గురౌ తోందని ఖాజా నగర్ లో మున్సిపల్ స్థలానికి పట్టా తెచ్చుకున్న నేపథ్యంలో సీపీఐ ఆందోళన కార్యక్రమాలు చేశామన్నారు. కమీషనర్ సకాలంలో స్పందించకపోవ డంతో నగరంలోని 35,36 డివిజన్లలో వార్డు సచివాలయం ప్రక్కనే సర్వేనెంబర్ 148/1లో 53 సెంట్లు,148/2 లో 32 సెంట్లు మొత్తం 85 సెంట్ల స్థలంలో కార్పొరేషన్ అధికారులు బోర్డులు నాటితే వైసిపి కి చెందిన కబ్జాకోరులు యథేచ్చగా బోర్డులు పెరికి వేశారని ఇంతజరుగుతున్నా కమిషనర్ నోరుమెదప డంలేదని అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎల్ పి నెంబరు 42/2000,సర్వే నెంబరు 353 లో ఉన్న 67 సెంట్ల కార్పొరేషన్ స్థలంలో సాక్షాత్తు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి 8 సెంట్లను కబ్జా చేసి ఓ షెడ్డు ను నిర్మించుకున్నాడన్నారు. ఇదే విషయం పుంఖాలు పుంఖాలుగా దినపత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయని గుర్తుకు తెచ్చారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. మున్సిపల్ రీజినల్ డైరెక్టర్, ఎమ్మెల్యే, ఎంపి, జిల్లా కలెక్టర్ ను సైతం కలసి కార్పొరేషన్ స్థలాల కబ్జా భాగోతాన్ని వినిపిస్తామని అప్పటికీ స్పందించని పక్షంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని స్తంభింప జేస్తామని హెచ్చరించారు.

సక్రమంగా అందని ఉచిత బియ్యం

విశాలాంధ్ర - కనేకల్లు : ఉచితంగానే బియ్యం సరఫరా పంపిణీ చేస్తున్నప్పటికీ కొంతమంది డీలర్ నిర్లక్ష్యం వలన నిరుపేదలకు ప్రభుత్వ రేషన్ అందకుండా పోతుంది. కనేకల్ మండలం పరిధిమాల్యం గ్రామంలో 1217032వ ప్రభుత్వ చౌక ధ్యాన షాపులో గత మూడు నెలలుగా సక్రమంగా బియ్యం అందడం లేదని కార్డు దారులు ఆరోపిస్తున్నారు. పంపిణీ కాలం ప్రారంభంలో కొంతమందికి కార్డుదారు లకు మాత్రమే నిత్యవసర సరుకులు అందించి, మిగిలిన బియ్యాన్ని బయట మార్కె ట్లకు తరలిస్తున్నట్లు నిరుపేదలు మండిపడుతున్నారు. ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వాహనములు ఏర్పాటు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. రేషన్ బియ్యం కోసం డీలర్ల చుట్టూ నెలల తరబడి కార్డు దారులు తిరుగుతూనే ఉన్నారు. ఈ విషయంపై డీలర్ శివమ్మ భర్త విజయ్‌కుమార్ మాట్లా డుతూ ప్రభుత్వమే బఫర్, అరకోత పేరుతో ప్రభుత్వమే కోతలు విధిస్తుందని వాపోయారు. మాకు ప్రభుత్వం అందించిన నిత్యవసర వస్తువులు కార్డు దారులకు సక్రమంగా పంపిణీ చేస్తున్నానని వివరించారు.

ఉత్తమ డ్రైవర్లకు అవార్డులు

విశాలాంధ్ర - ఉరవకొండ: ఉరవకొండ ఏపీఎస్ఆర్టీసీ డిపోలో డ్రైవర్లుగా పని చేస్తున్న వెంకటేశులు, పి.భాష, బిఎల్ నారాయణలు ఎలాంటి ప్రమాదాలు చేయకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానానికి చేర్చడంలో తమ విధులను అంకిత భావంతో పనిచేస్తున్నందుకు గాను ఉత్తమ ప్రమాద రహిత అవార్డులు, నగదు పారితోషకం ప్రశంసా పత్రాలను పొందారు. శుక్రవారం అనంతపురం పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కడప జోనల్ చైర్మన్ మాల్యవంతం మంజుల, డీఎస్పీ మహబూబ్‌బాషా, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ చేతుల మీదుగా వారు ఈ అవార్డులు అందుకున్నారు. వీరిని ఉరవకొండ డిపో మేనేజర్ బాలాజీ దయల్, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులుతో పాటు తదితర సిబ్బంది అభినందించారు.

పూర్వ విద్యార్థులు ఆర్థిక వితరణ

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల అనంతపురం 1989-93 కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. సుజాత బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూపాయలు 4,68,000/- లు ఆర్థిక వితరణను శుక్రవారం ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధనకు అందజేశారు. ఉపకులపతి మాట్లాడుతూ.. విశ్వ విద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి, ఆర్థిక,విజ్ఞాన, ఉపాధి కల్పన, విలువైన సలహాలు, సూచనలను అమూల్యమైనవి అని అన్నారు. ఆర్థిక వితరణను శిల్పా హాస్టల్ పునర్నిర్మాణం చేపట్టేందుకు ఖర్చు చేయాలని సూచించినట్లు పూర్వ విద్యార్థి యన్.రాఘవేంద్ర తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతి సదుపాయాలను కల్పించేందు కు తమ వంతుగా సాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, డైరెక్టర్లు వి. సుమలత, సి. శోభా బిందు, ఆర్. కిరణ్మయి, సుబ్బా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. సుజాత, పూర్వ విద్యార్థులు అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కానీ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - శెట్టూరు : మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్నిశాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. గత సమావేశం విద్యుత్ సమస్య పరిష్కరించాలని సర్పంచులు, ఎంపీటీసీలు సభా దృష్టికి తీసుకొచ్చారు. కానీ అధికారులు తీరు మారలేదని అధికారులు మండిపడ్డారు. ములకలేడు గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం పూర్తిగా దెబ్బతినిందని, గత సమావేశం చెప్పినప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందారు. ఇంచార్జ్ ఎంపీడీవో గంగావతి, తహసిల్దార్ ఫణి కుమార్, వైస్ ఎంపీపీలు చెవులకిష్టప్ప, వడ్డే లక్ష్మీదేవి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

లెప్రసీ వ్యాధి పై అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర - యాడికి : మండల పరిదిలోని నగరూరులో లెప్రసీ వ్యాధి పై విద్యార్థులతో హైస్కూల్ హెచ్.ఎం, వి. మార్కస్, ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీ పీ ఎం ఓ, వీ. రామచంద్ర విద్యార్థులకు కుష్ఠ వ్యాధి లక్షణాలు, నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం లెప్రసీ వ్యాధి బ్యానర్ తో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు,ఆరోగ్య పర్యవేక్షకులు జె.షబ్బీర్, ఎం.ఎల్.హెచ్.పీ, జ్యోతి,ఎ ఎన్ ఎం,పీ.రమాదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రమణానాయక్

విశాలాంధ్ర - శింగనమల: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణాధికారిగా జనరల్ సర్జన్ డాక్టర్ రమణా నాయక్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణాధికారిగా జనరల్ సర్జన్ డాక్టర్ రమణా నాయక్ శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ రోషన్ సాబ్ జిల్లా కేంద్రంలోని సర్వజన ఆస్పత్రికి బదిలీ అయ్యారని, ఆ స్థానంలో నన్ను నియమించారని, నేను నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యం అందిస్తానన్నారు.

ఎంపీపీగా కరణం పుష్పావతి ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-విడపనకల్లు: విడపనకల్లు ఎంపీపీగా కరణం పుష్పావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆమె ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. మూడు నెలల క్రితం అప్పటి ఎంపీపీ నాగలక్ష్మి వ్యక్తిగత కారణాలతో ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. దింతో ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం విడపనకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి అంజుమన్ సప్రిన్ ఆధ్వర్యంలో తిరిగి ఎన్నిక నిర్వహించారు. ఎంపీపీ పదవికి ఎంపీటీసీ లందరూ కరణం పుష్పావతి భీమరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిపిగా ప్రమాణ స్వీకారం అనంతరం ఛాంబర్‌లో ఎంపీడీవో శ్రీనివాసులు సమక్షంలో కరణం పుష్పావతి బాధ్యతలు చేపట్టారు. పలువురు నాయకులు, అభిమానులు పుష్పగుచ్చాలు అందించారు. పూలమాలు,శాలువాలతో అభినందించారు. ఎంపిపి పుష్పావతి - భీమరెడ్డి దంపతులను సన్మానించారు. ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, ఫిబ్రవరి 2023

ఇసుక రిచ్ వద్దని సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర - హిందూపురం: హిందూపురం రూరల్ పరిధిలోని సంతేబిదనునూరు గ్రామ సమీపంలో వున్న పెన్నా నదిలో,

ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్న ఇసుక రిచ్ వద్దని శుక్రవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ గ్రామస్తులు మాట్లాడుతూ, గ్రామానికి వందల సంవత్సరాల నాటి స్మశానం, ప్రభుత్వ పాఠశాలలో నీళ్లు చేరి విద్యార్థులు చదువుకి తీవ్ర ఆటంకం కలిగినదని గ్రామస్తులు తెలిపారు. గతంలో మూడుసార్లు ఇక్కడ ఇసుకరీచ్ ఏర్పాటు చేశారని, గ్రామంలోని రైతులు ప్రజలు వెంటనే ఇసుక రీచ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాబు కృష్ణ, ఫక్రుద్దీన్, గ్రామస్తులు రామాంజనేయులు, లింగప్ప, శ్రీనివాసులు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలి

విశాలాంధ్ర - బత్తలపల్లి : జగనన్న ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5 లక్షల లబ్ధిదారులకు మంజూరు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండలంలో జగనన్న కాలనిలో సీపీఐ ఆధ్వర్యంలో జనవరి 17 నుండి ఫిబ్రవరి 6 వరకు జరిగే సీపీఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులతో కాలనీ లోని సమస్యలు తెలుసుకొని సంతకాలు సేకరించారు. అనంతరం అయన మాట్లా డుతూ జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రస్తుతం ఇస్తున్న రూ. 1,80,000ను 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలో పేరుతో నిర్మిస్తున్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించలేదని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు.ప్రస్తుతం ఉన్న ధరలకు 1,80,000ఏమాత్రం సరిపోదని, లబ్ధిదారులు అప్పులు చేసుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.స్థానికు లు సీపీఐ బృందానికి తమ బాధను తెలిపారని అన్నారు. అదేవిధంగా టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని

సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. పట్టణాలలో ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రతి పేదవాడికి రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. పట్టణంలోనీ టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో, జగనన్న ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో ఫిబ్రవరి 6న శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు.ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్రస్థాయి మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, వెంకట నారాయణ, ఓబిలేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు సంఘీభావం

విశాలాంధ్ర-పెనుకొండ : తెలుగుదేశం పార్టీ

జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారంతో 100 కిలోమీటర్ల యువగలం పాదయాత్రను పూర్తి చేసుకున్న సందర్భంగా పెనుకొండ లోని సవితమ్మ కార్యాలయంలో యువనేత నారా లోకేష్ యువగలం పాదయాత్రకు మద్దతుగా ఫ్లకార్డుతో పాదయాత్రకు సంఘీభావం తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ. ఆమెతోపాటుగా వెంకటేష్, సూర్య నారాయణ, త్రివేంద్ర, గోపాల్, వాసుదేవరెడ్డి, బాబుల్ రెడ్డి, మణికంత, మద్దిలేటి పందిపర్తి రాజు, వీరచిన్న, గోపి, పాల్గొన్నారు.

కార్మికుడు రైలు క్రింద పడి ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోని సిద్దయ్యగుట్టకు చెందిన చేనేత కార్మికుడు జింక హరీష్ (33) అప్పుల బాధ తాళలేక రైలు కిందపడి, ఆత్మహత్య చేసుకున్నాడు. ధర్మవరం జిఆర్పి రైల్వే పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సిద్దయ్య గుట్టలో మృతుడు హరీష్, అన్న చంద్రమోహన్, తండ్రి రామాంజనేయులు, తల్లి లలితమ్మ చేనేత కార్మిక వృత్తిని నమ్ముకొని, జీవనాన్ని కొనసాగించేవారు. కరోనా సమయంలో ముడి సరుకుల ధరలు పెరగడం, నేసిన చీరకు గిట్టుబాటు ధర రాలేకపోవడంతో, కుటుంబమంతా పూర్తిగా తల్లడిల్లి, మనోవేదనకు గురైంది. ఇందులో భాగంగానే మృతుడు హరీష్ తెలిసిన, తెలియని చోట దాదాపు 20 లక్షల వరకు అప్పు చేశాడు. కరోనా వెళ్లిపోయిన తర్వాత కూడా పాత అప్పులు, జీవనం జరగడానికి మరింత అప్పులు చేసి, ప్రతిరోజు మదన పడేవాడని తెలిపారు. ఇక చేసేది లేక గురువారం సాయంత్రం కటింగు షాపుకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన హరీష్,మృత్యువాత పడటం పట్ల కుటుంబ సభ్యులందరూ కూడా బోరున విలపించారు. మృతుడు అవివాహితుడని తెలిపారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ధర్మవరం రైల్వే జిఆర్పి. ఎస్ఐ. గోపి కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మున్సిపల్ గదులు వేలంపాట

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించిన కాయగూరల మార్కెట్లో భాగంగా మొదటి అంతస్తు 51 షాపు రూములు ఈ నెల ఏడవ తేదీన పాత కూరగాయల మార్కెట్ వద్దనే వేలంపాటను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి అంతస్తు షాపు రూములు అద్దెలో 40 శాతం డిస్కౌంట్ కలదు అని తెలిపారు. మొదటి అంతస్తులు బ్లాక్-1 నుండి బ్లాక్-6 వరకు సౌత్, వెస్ట్, ఈస్ట్, నార్త్ లలో బ్లాక్ వన్ కు గుడ్ విల్ సొమ్ము 5 లక్షల నుండి 8 లక్షల వరకు, బ్లాక్-2లో గుడ్ విల్ లక్షల నుండి 8.90 వరకు, బ్లాక్-4 లో గుడ్ విల్ సొమ్ము 8.80 లక్షల నుండి తొమ్మిది లక్షల వరకు, బ్లాక్‌బి5 లో గుడ్ విల్ సొమ్ము ఐదు లక్షల నుండి, బ్లాక్-6 లో4.2 లక్షల నుండి 4.40 లక్షల వరకు ఉంటుందన్నారు. అదేవిధంగా ఈ మార్కెట్ కు కీర్తిశేషులు కేతిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి పేరును కూడా పెట్టడం జరిగిందన్నారు. ఈ నూతన మార్కెట్లో అన్ని రకాల వసతులతో పట్టణ నడిబొడ్డున కలదు అన్నారు, 1.79 ఎకరాల విస్తీర్ణంలో నూతన కూరగాయలు మార్కెట్, అండ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం జరిగిందన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు ఒక లక్ష సాల్వెంట్స్ సర్టిఫికెట్ కలిగి ఉండి, లక్ష రూపాయలు డీడీ లేదా నగదు రూపంలో డిపాజిట్ ముందుగానే చెల్లించవలెనని తెలిపారు. ఈ అవకాశాన్ని వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-రొద్దం : సత్యసాయి జిల్లా స్థానిక ఎరువుల దుకాణాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ విజిలెన్స్ అధికారులు తనకిలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజన్స్ విభాగం విభాగం వ్యవసాయ అధికారి వాసు ప్రకాష్, సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణయ్య, వ్యవసాయ అధికారి నివేదిత, ఓం సాయి ట్రేడర్స్, నర్సింహా ట్రేడర్స్ దుకాణాలు తనిఖీ చేయగా డి ఏ పి ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా రైతులకు అధిక ధరలతో అధిక ధరలతో అమ్ముతున్నారని నిర్ధారణ కావడంతో 11,5 టన్నుల మూడు లక్షల పదివేల ఐదువందల విలువ రూపాయల విలువగల డి ఎ పి ఎరువులను సిజ్ జరిగింది. తదుపరి చర్యల నిమిత్తం జాయింట్ కలెక్టర్ కోర్టుకు 6ఏ కేసు మండల వ్యవసాయ అధికారి నివేదిత ఫిర్యాదు చేయడం జరిగింది. ఎరువుల దుకాణాలు దారులు అధిక ధరలకు అమ్మినమ్మినచో అట్టువారిపై చట్టపరమైన తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి అంజాద్ భాష, హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరయ్య, కానిస్టేబుల్ జనార్ధన్ పాల్గొన్నారు.

గర్భవతులకు అన్నదానం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం ఆరోగ్యపరంగా చికిత్సల కోసం హాజరైన గర్భవతులకు సత్యసాయి సేవా సమితి తరపున, సుంకు రఘు కుటుంబ సభ్యులు గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపం, కొనియాడారు. పౌష్టికాహారం తినడం వల్ల గర్భవతులు ఆరోగ్యవంతులంగా ఉండి సుఖ ప్రసవనాలు జరిగేందుకు వీలుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకు రోహిత్, డాక్టర్ తేజస్విని భాయ్, సత్య సాయి కమిటీ సభ్యులు, ఏఎన్ఎం లు, వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - అగళి : ఏడీసీసీ బ్యాంకు సేవలను ఖాతాదారులు రైతులు

సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో అధ్యక్షులు జయరామప్ప తెలిపారు. ట్యాంక్ స్థాపించి 105 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మధుడి ఏడిసిసి బ్యాంకులో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్రాంత ఉద్యోగి కల్లప్ప మాట్లాడుతూ అగళి మండలంలో ఏ డి సి సి బ్యాంక్ రావడం తమకు చాలా మేలు జరిగిందని, మండల వ్యాప్తంగా చాలా మంది రైతులు ఎడిసిసి బ్యాంకులో పంట రుణాలు పొంది సకాలంలో రెన్యువల్ చేయించుకుంటు న్నారని తెలిపారు. రైతులు ఈ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ రిటైర్డ్ మేనేజర్ కల్లప్ప, రోళ్ళ ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ మోతి రామ్ నాయక్, అసిస్టెంట్ మేనేజర్ పావిరెడ్డి, సీఈవో లు హనుమంతరాయప్ప, సీఈఓ భోజన్న, అసిస్టెంట్ మహేష్ పాల్గొన్నారు.

రేగాటిపల్లి రైల్వే గేట్ మూత

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు లో గల రైల్వే గేట్ ను శనివారం ఉదయం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరమ్మత్తులు ఉన్నందున రైల్వే గేటును తెరువబడదని పెనుకొండ రైల్వే విభాగం సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సుదాన్స్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే ట్రాక్ల యొక్క మరమ్మతులు వేగవంతంగా నిర్వహించాల్సి ఉన్నందున, ప్రస్తుతం రేగాటిపల్లి రైల్వే గేటును ఒక రోజు పాటు మూసివేస్తున్నట్లు తెలిపారు. కావున పట్టణ ప్రజలు సహకరించాలని తెలిపారు.

ప్రత్యేక హోదా సాధించడంలో విఫలం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నేడు టిడిపి వైఎస్ఆర్సిపి పార్టీలు రాష్ట్ర హక్కులు ప్రత్యేక హోదా సాధించడంలో పూర్తిగా విఫలం అయ్యారనీ ఏపీ సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం పేర్కొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ "చేయి చేయి కలుపుదాం-రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తాం" అన్న స్ఫూర్తితో జనవరి 26 నుండి మార్చి 26 వరకు రెండు నెలల పాటు కాంగ్రెస్ పార్టీ చేపట్టిందన్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల నుండి ప్రజల మద్దతు లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నేడు ధర్మవరంలో ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్ ఏపీకి అన్యాయం, ద్రోహం చేసిందని, అభివృద్ధి శూన్యము అని వారు కేంద్రంపై మండిపడ్డారు. నేడు బిజెపితో టిడిపి వైఎస్ఆర్సిపి లు మద్దతు పలకడంతోనే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రం అప్పుల పాలు కూడా కావడం ప్రజల దురదృష్టకరమన్నారు. ప్రత్యేక హోదా సాధిస్తామని ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం, నేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కూడా పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా సాధిస్తాం అన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన హామీని నిలబెట్టుకోలేదని తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. 75 సంవత్సరాల చరిత్రలో ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తూ ఉండేవారిని నేడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ప్రభుత్వ ఉద్యోగులు గవర్నర్ దగ్గరకు వెళ్లి మాకు వేతనాలు వచ్చేలా, భద్రత

కల్పించేలా ప్రత్యేక చట్టాన్ని తేవాలని అడగడం, వైయస్సార్ సీపీ ప్రభుత్వానికి చెంప వేటు అని తెలిపారు. నేడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిపోయిందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్డున పడ్డారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరాలన్న ఉద్దేశంతోనే ఈ పోరాటం సల్పుతున్నామని, తద్వారా రాష్ట్ర హక్కులు సాధించడంతోపాటు ప్రత్యేక హోదాను కేవలం కాంగ్రెస్ పార్టీ నే సాధిస్తుందని వారు ధీమాను వ్యక్తం చేశారు. 95 శాతము రాష్ట్ర ప్రజలు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అనుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపితం చేయడానికి నిరంతరం శ్రమ పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్, హిందూపూర్ పార్లమెంటు ఇన్చార్జి శ్రీధర్, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ రంగన అశ్వత్ నారాయణ, తాడిమర్రి మండల కన్వీనర్ కాటమయ్య ,వెంకటరెడ్డి, గిరి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ అధ్యక్షులు ప్రసాద్, ఎన్ ఎస్‌యు ఐ నాయకులు నరేంద్ర, రంగనాథ్, సురేష్, గణేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి సవితమ్మకి లేదు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శుక్రవారం వైఎస్ఆర్సిపి నాయకులు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ కురుబ కార్పొరేషన్ మాజీ చైర్మన్ టిడిపి నాయకురాలు సవితమ్మ గురువారం పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ మరియు వారి తమ్ముళ్ల మీద లేనిపోని ఆరోపణలు చేస్తూ పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే అక్రమ ఆస్తులు సంపాదించారని, వారి తమ్ముళ్లు అక్రమంగా సంపాదిస్తున్నారని నోటికొచ్చినట్లు మాట్లాడటం సబబు కాదని, నేను సక్రమంగా వ్యాపారాలు నిర్వహించుకుంటూ పక్కా లీగల్తో ఉన్నాని ఆమె తెలిపారు. ఆమె కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడుతూ విమర్శల? ఏమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ను విమర్శించే స్థాయి టీడీపీ నాయకురాలు సవితమ్మకు లేదని, ఆమె కర్ణాటక డీజిల్, పెట్రోల్ అక్రమ వ్యాపారం ఖ్వారి, రైల్వే కాంట్రాక్టు పనుల్లో కోట్ల రూపాయల ప్రజా ధనం దోపిడీ చేసిన సవితమ్మ ఆమె భర్త వెంకటేశ్వరవు తమ అవినీతిని ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఇటీవల సిబిఐ అధికారులు సవితమ్మ ఇంట్లో సోదాలు నిర్వహించడం వారి అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తుందుందని

నాయకులూ పేర్కొన్నారు. అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏమ్మెల్యే తో పాటూ ఆయన సోదరులను విమర్శించడం ఆమె స్థాయికి తగదన్నారు. మంచితనం, ప్రజాబలం ,ఉన్న కుటుంబం శంకరనారాయణ కుటుంబం అని సవితమ్మ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. విమర్శించే ముందు ఒకసారి ఆలోచించాలని ఆమెకు హితువు పలికారు. నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర పూర్తిగా ఫ్లాప్ అయింది అని, పాదయాత్ర ని ఆపేస్తే ప్రజలు సంతోషిస్తారని నాయకులూ పేర్కొన్నారు.కన్వీనర్ బాబు, ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్, టౌన్ కన్వీనర్ బోయ నరసింహ, రఘనాథ్ రెడ్డి,భాస్కర్ నాయక్,రామాంజినేయులు, వెంకటరామి రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు కృష్ణ రెడ్డి,మాజీ సింగల్‌విండో అధ్యక్షులు శ్రీనివాసులు, మారుతీ,శ్యామ్ నాయక్,సోమశేఖర్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

విద్య,ఉద్యోగాల కోసం ఐదు శాతం రిజర్వేషన్లు

విశాలాంధ్ర-గోరంట్ల: ముస్లిం మైనార్టీల విద్య ,ఉద్యోగాల లో అవకాశం కల్పించేందుకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి దేనని, ఆయన తనయుడు సిఎం జగన్ ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వారి అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకరనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పెనుకొండ నియోజకవర్గం లోని గోరంట్ల మండలం మల్లాపల్లి వద్దగల జగనన్న కాలనీలో మసీదు మరియు శివుని, రామ దేవాలయం,అనాధ ఆశ్రమానికి ఎమ్మెల్యే మాల గుండ్ల శంకరనారాయణ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రకృద్దిన్, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్,ఏం పిపి ప్రమీల మూర్తి, సర్పంచ్ సరోజ నాగే నాయక్,ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపిటిసి హసేన్, జడ్పీకో ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాష, మండల

కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, మైనార్టీ నాయకులు మసూద్ వలి, పీర్ మహమ్మద్, జబీవుల్ల, ఆతావుల్లా,హిదాయ తుల్లా, సైఫుల్ల, హైదర్ సాబ్ తో పాటు ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్ మసీద్ నిర్మాణానికి రూ.50 వేలు,శివాయ దేవాలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం ప్రకటించారు,అదే విధంగా గోరంట్ల మండలానికి ప్రభుత్వం ద్వారా పశు వైద్య శాఖకు నూతనంగా కేటాయించిన డాక్టర్ వైయస్సార్ సంచార పశు వైద్యశాల అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. పశువైద్య శాఖ అధికారులు శుభదాస్, శ్రీనివాసులు,వార్డు సభ్యులు రంగారెడ్డి, తులసి కుమార్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు

విశాలాంధ్ర - అగళి : రైతులకు జగన్ ప్రభుత్వంలో పెద్దపేట వేస్తుందని

అందులో భాగంగానే నాణ్యమైన విద్యుత్ అందిం చేందుకు ప్రభుత్వం కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలపరిధిలోని రామనపల్లి గ్రామంలో నూతనంగా రు.4 కోట్లతో వ్యయంతో ఏర్పాటు చేయనున్న 5 ఎంవిఏ కెపాసిటీ గల ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడానికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ రైతులకు పగటిపూట నిరంతరంగా 9గంటలపాటు ఉచిత విద్యుత్ ను వ్యవసాయానికి విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, అనంతపురం ఎస్ ఈ సురేంద్ర,ఏ డి ఈ ప్రసాద్ రెడ్డి,డిఇ భూపతి, కన్ స్ట్రక్షన్ ఈ ఈ మోహనమ్మ,ఎడిఈ లు శ్రీకాంత్ రెడ్డి, ఏడిఈ సుబ్రహ్మణ్య ప్రసాద్ ఏఈ లు శ్రీనివాస్ బాబునరసింహమూర్తి ఎల్ఐ వసంత కుమార్, లైన్ మ్యాన్ లు ఉమాపతి, నరసింహమూర్తి, సర్పంచ్ కృష్ణప్ప,వైస్ ఎంపీపీ గాయత్రి హేమంతరాజు, ఎంపీటీసీ మంజుల సతీష్,చంద్రప్ప, శివన్న, సర్పంచులు రామకృష్ణప్ప, సరస్వతి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

విశాలాంధ్ర-కొత్తచెరువు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన ఇవ్వగలం పాదయాత్ర శుక్రవారం రోజుకు 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నందున మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు సంఘీభావం తెలుపుతూ పోస్టర్లను విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం నుండి పాదయాత్ర ప్రారంభించి కొనసాగిస్తున్నాడని, ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు పాదయాత్ర కొనసాగిస్తున్నారు. తమ సమస్యలను పాదయాత్రలో ఆయనకు ప్రజలు తెలియ చెప్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరినాథ్ చౌదరి, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు గాజుల చంద్రమోహన్, రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, కిరణ్, సురేష్, బోయ రాజు, ప్రభాకర్, సాకల సుబ్బరాయుడు, గోపాల్ రెడ్డి ,పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం డిఎస్పి

హుస్సేన్ పీరా,సిఐ కరుణాకర్, ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తూ వ్యాపారం చేసుకుంటున్న వారి వివరాలు తెలియజేశారు. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో మరువపల్లి క్రాస్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న టిడిపి మండల కన్వీనర్ సిద్దయ్య, వారి అనుచరులు పట్టుబడినట్లు వారి నుంచి లక్ష రూపాయలు విలువ చేసే 30 కేసుల మద్యాన్ని పట్టుకున్నట్లు వారు నుంచి ఒక కారు కె ఏ 41 ఏ 63 34 నెంబర్ గల కారులో మద్యాన్ని తరలిస్తుండగా అందులో టిడిపి కన్వీనర్ సిద్దయ్య మరియు భాష అనే వ్యక్తులు ఇద్దరు ద్విచక్ర వాహనంలో ఏపీ 39 ఎంఆర్ 86 70లో ముందుగా ఎస్కార్ట్ గా వెళుతూ అనుమానం రాకుండా వెళ్తూ ఉండేవారు.వెనకాల మధ్యమున్న వాహనాన్ని తీసుకు వెళ్లేవారు. వేరితోపాటుగా ప్రశాంత్ కుమార్, కృష్ణారెడ్డి అనే వ్యక్తులు కూడా అరెస్ట్ చేసామని, వీరు ఎవరికైనా మద్యం కావాలంటే వీరికి తెలియజేసిన ఎడల కర్ణాటక కు వెళ్లి ఎవరికి తెలియకుండా మద్యం సరఫరా చేస్తూ ఉండేవారని, ఇలాగే పోలీసులు కళ్ళు కప్పి అనేకమార్లు మద్యం తరలించినట్లు విచారణలో వెల్లడైందని, వీరిని వెంటనే కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచినట్లు డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కష్టపడి కాపలా కాసి అక్రమ మద్యం సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకున్నందుకు మారుతి, ఆదినారాయణ,భూమేష్, నాగరాజు నాయక్, లను డీఎస్పీ అభినందించారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కృష్ణాజిల్లాలో జరుగు 41 వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి పాల్గొనే షూటింగ్ బాల్ జట్టు ఎంపికను శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎంపిక చేశారు. ఈ పోటీలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య ప్రారంభించగా జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులలో 24 మంది జిల్లాస్థాయి షూటింగ్ బాల్ కు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి పూల ప్రసాద్ తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు కృష్ణాజిల్లాలోని హనుమాన్ జంక్షన్ లో జరిగే 41 వ రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు నాగరాజు, రేఖ, వినయ్ కుమార్, పీఈటీలు, స్వర్ణ కుమారి, చెన్నమ్మ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు రవికుమార్, వెంకటేశ్వర ప్రసాద్, ఆదినారాయణ, జనార్ధన్, పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి సమీక్ష లక్ష్యాలు

విశాలాంధ్ర - కనగానపల్లి : ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన మీటింగ్‌లో రాబోవు సంవత్సరాలలో అభివృద్ధి సాధించు కోవడం కోసం దిశా, నిర్దేశాలు మరియు వాటి ఆవశ్యకత గురించి చర్చిండమైనది. ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఈ కార్యక్ర మంలో ద్వాక్రా మహిళ అధ్యక్షురాలు, మండల పరిధిలోని అందరు గ్రామ సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగినది.

అన్నదానం పుణ్యదానం లాంటిది

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అన్నదానం పుణ్య దానం లాంటిదని వార్డ్ కౌన్సిలర్ కుండా చౌదయ్య తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని గొట్లురూ గ్రామంలో గల అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కుండా చౌదయ్య మాట్లాడుతూ మా కుమారుడు రేవంత్ కుమార్, సారిక ప్రియ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఈకార్యక్రమం చేయడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రతి వ్యక్తి సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని, మానవసేవే మాధవ సేవగా భావించి, ఇతరులకు సాయం చేయాలని తెలిపారు.కుండా యశోదమ్మ, శారదమ్మ, ధనుష్ కుమార్, సత్య వరప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా జరిగిన రథోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కొత్తపేటలో గల లక్ష్మీ వెంకటేశ్వర



స్వామి వారి దేవాలయంలో 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు జనవరి 31వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు . ఇందులో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం ఉదయము విశ్వకేశన ఆరాధన, యాగశాల ప్రవేశము, ద్వారా తోరణా, ధ్వజ కుంభ పూజ, అర్చకులు సుదర్శనాచార్యులు, సునీల్ కుమార్ తో పాటు తిరుమల తిరుపతి పురోహితులు ప్రశాంతు, భార్గవ, మహేష్ లు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలు చేసి, ఉదయం గజ వాహనము, సాయంత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం తిరుమల తిరుపతి దేవస్థాన స్వాములచే నిర్వహించారు.తదుపరి హనుమంత వాహనముతో భక్తాదులకు దర్శనమిచ్చారు.ఈ బ్రహ్మోత్సవాలుకు వాహన ఉభయ దాతలుగా గాజుల విజయ లక్ష్మి, గాజుల నాగేంద్ర, సి కే. రత్న, సి కె. గోవిందు- మంజునాథ మహేశ్వరి సిల్క్స్ వారి సహకారముతో నిర్వహిస్తున్నందుకు కమిటీ ప్రతినిధులు మేటికలకుల్లాయప్ప, దత్త శివ,బేల్లే నాగప్ప,సాగా సురేష్,శంకర సంజీవులు, రంగా శీన, గుద్దిటి రామాంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్‌డి హెచ్ఎస్ వాలంటీర్లు, మహిళా మండలి వారు భక్తాదులకు, సహాయకులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, ట్రస్ట్ సిబ్బంది, అభివృద్ధి కమిటీ, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీపీగా మజ్జిగ అంజలి ఏకగ్రీవం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి

ఎంపీపీగా మజ్జిగ అంజలి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. వారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారము మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ శ్రీశైలం ప్రవీణ ఇటీవల రాజీనామా చేయడం తో కాళీ ఏర్పడ్డ స్థానానికి ఎన్నికల అధికారి ఎన్నిక నిర్వహించారు. సమావేశానికి ఎంపీటీసీలు అందరూ హాజరయ్యారు. సర్వసభ్య సమావేశంలో ఎన్నికల అధికారి ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. ఎంపీటీసీలు ఏకగ్రీవంగా గంగినేపల్లి ఎంపీటీసీ మజ్జిగ అంజలిని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారి మజ్జిగ అంజలికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఎంపీపీగా మజ్జిగ అంజలి బాధ్యతలు స్వీకరించారు. తన ఎన్నికకు సహకరించిన ఎంపీటీసీలు మరియు మండల కన్వీనర్ వెల్దుర్తి నర్సిరెడ్డి, జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ పసల గాయత్రీ నరసింహారెడ్డి మరియు నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, ఆఫీసు సిబ్బందికి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు..

గ్రామంలో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని దేమకేతేపల్లి గ్రామ

పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికై రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా పంచాయతీ పరిధిలోని 9 గ్రామాల్లో ప్రజా సమస్యలు తీర్చాలనే లక్ష్యంతో సర్పంచ్ ఈడిగ తిరుమలేశ్ వై.గొల్లపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను తీర్చడానికి తన స్వంత నిధులతో నూతన పైపు లైన్లను ఏర్పాటు చేశారు. ఎల్ఈడీ దీపాల స్థానంలో కొత్త ఎల్ఈడీ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. తాను పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్డిటి ఇళ్లకు కరెంట్ పోల్ లను ఏర్పాటు చేసి తన స్వంత నిధులతోనే కేబుల్ కొనుగోలు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారం రోజులుగా ఈ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం పని చేసిన పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ అభినందించారు. పంచాయతీలకు ఎటువంటి నిధులు రానప్పటికీ రాబోవు రోజుల్లో ప్రతి గ్రామంలోను పర్యటించి చిన్న పాటి సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ తిరుమలేశ్ తెలిపారు.

వధువరులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-కదిరి: టిడిపి మండల కన్వీనర్ చెన్నకేశవులు అన్న కుమార్తె వివాహ వేడుకలో పాల్గొనీ నూతన వధు వరులను టిడిపి ఇంఛార్జి కందికుంట వెంకట ప్రసాద్ ఆశీర్వదించారు.శుక్రవారం పీవీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహానికి ధర్మవరం టిడిపి ఇంఛార్జి పరిటాల శ్రీరామ్,పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ రెడ్డి,టిడిపి రాష్ట్ర మహిళా సభ్యురాలు పర్వీన్ భాను పాల్గొన్నారు.